# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 03.09.2017

## <u>ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై మహిళా స్కూటర్ ర్యాలీ</u>

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ది. 3. 9. 17న ఇన్నర్ వీల్ క్లబ్ మరియు విజయవాడ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా స్కూటర్ ర్యాలీని నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.

మొగల్‌రాజుపురం సిద్ధార్ధ కళాశాల వద్ద నుండి ప్రారంభమైన స్కూటర్ ర్యాలీలో విజయవాడ పోలీస్ శాఖ తరపున మహిళా మిత్ర, మహిళా రక్షక్ కోఆర్డినేటర్‌లు, ఇన్నర్ వీల్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ యొక్క ఆవశ్యకత, త్రిపుల్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపడం, అతి వేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం వలన కలిగే అనర్ధాల గురించి ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కలిగించడం జరిగింది.

స్కూటర్ ర్యాలీని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు జండాఊపి ప్రారంభించిగా కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, వాసవ్య మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విధ్య, శ్రీమతి  కీర్తి, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --